అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 252 | శుక్రవారం 4 జూలై 2025 | పేజీలు : 4 | వెల : 3/-



# ప్రధాని మోదీ చెప్పేవన్నీ అబద్ధాలే

- ప్రధాని మోదీలాగా ఇందిరా గాంధీ భయపడ లేదు : ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే
- ఎవరు వచ్చినా బంగ్లాదేశ్‌కు స్వాతంత్రం ఇస్తామని ఇందిరాగాంధీ ప్రకటించారు.. అదే పని ఆమె చేసి చూపించారు..
- క్షమాపణలు చెప్పడమే బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల పని.. రాజ్యాంగం నుంచి లౌకిక అనే పదాన్ని తీసి వేయాలని బీజేపీ చూస్తోంది
- సెక్యులర్ అనే పదం రాజ్యాంగంలోనే లేదని బీజేపీ చెపుతుంది.. ఆ విషయంపై మోదీ ఎందుకు నోరు విప్పరు?
- ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం.. హైదరాబాద్‌కు మోదీ చేసింది శూన్యం
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కారణం కార్యకర్తలే.. అందరూ కలిసికట్టుగా భారత రాష్ట్ర సమితిని ఓడించి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చారు

3

మూణ్నాళ్ల ముచ్చటే అన్నారు..

## అపోహలను పటాపంచలు చేశాం

- ఢిల్లీలో ఉండే మోడీ అయినా..
- గల్లీలో ఉండే కేడీ అయినా రండీ తేల్చుకుందాం
- రైతుల శ్రేయస్సు కోసం చేసిన పనులపై బహిరంగ చర్చకు రావాలని బీజేపీ, బీఆర్ఎస్ నేతలకు రేవంత్ సవాల్
- ఒడిదొడుకులు అధిగమించి ముందుకెళ్తున్నాం
- వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు పెరగబోతున్నాయి
- మహిళలకు రిజర్వేషన్లు అమలు కానున్నాయి
- కార్యకర్తలకు అన్ని పదవులు దక్కే వరకూ విశ్రాంతి తీసుకోబోం

## జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు!



- పొలాల్లో నాటిన సర్వే రాళ్లపై జగన్ బొమ్మల తొలగింపు పూర్తి
- రైతులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు
- ప్రోటోకాల్ విధుల నుంచి రెవెన్యూ సిబ్బందికి మినహాయింపు
- రెవెన్యూ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం గ్రాంట్స్ కింద ఇచ్చే అంశాన్ని పరిశీలించండి. ఈ విషయంలో సుప్రీం కోర్టు తీర్పు ఉండడంతో ఎలా ముందుకు వెళ్లాలి అనే అంశంలో న్యాయ పరమైన సలహాలు తీసుకోండని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాయంలో రెవెన్యూ శాఖపై సిఎం చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారం ప్రధాన లక్ష్యంగా రెవెన్యూ శాఖ అనునిత్యం పనిచేయాలి, శాఖ పరిధిలో తెచ్చే ప్రతి కార్యక్రమం కూడా ఆ దిశగానే ఉండాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రెవెన్యూ శాఖ లో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపితే ప్రభుత్వానికి కూడా మంచి - మిగతా3లో

నగర వైభవాన్ని చాటిచెప్పేలా

## విజయవాడ ఉత్సవ్

దసరా ఉత్సవాల సమయంలో నిర్వహించేందుకు కసరత్తు

విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ సమీక్షించిన సిటీ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు జిల్లా కలెక్టర్



**అంకుశం ప్రతినిధివిజయవాడ: జులై 4**

విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఏటా శరన్నవరాత్రులు ఎంతో వైభవంగా జరుగుతాయని.. దసరా ఉత్సవాల సమయంలో విజయవాడ నగర వైభవాన్ని చాటిచెప్పేలా.. విద్య, వైజ్ఞానిక, సాంస్కృతిక, కళా వారసత్వాన్ని ప్రతిబింబించేలా విజయవాడ ఉత్సవ్ ఆలోచనకు కార్యరూపమిచ్చేందుకు కసరత్తు చేస్తున్నామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) - మిగతా2లో



వైసీపీ తాటాకు చప్పుళ్లకు

## భయపడం

- పవన్ కల్యాణ్ మాస్ వార్నింగ్
- వైసీపీ ప్రభుత్వంలో ప్రకాశం జిల్లాని అభివృద్ధి చేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారు
- తమ ప్రభుత్వం కక్ష తీర్చుకునేది కాదు
- తప్పులు చేస్తే శిక్షించే ప్రభుత్వం
- వ్యక్తిగతంగా తనకు ఎవరిపైనా కోపం లేదు
- గొంతులు కోస్తామనే వైసీపీ తాటాకు చప్పుళ్లకు భయపడం
- మళ్లీ అధికారంలోకి ఆ పార్టీ నేతలు ఎలా వస్తారో

## రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా క్షీణించింది

- పచ్చమూకల పైశాచికత్వంపై వైఎస్ జగన్ ఆగ్రహం
- రెడ్‌బుక్, పొలిటికల్ గవర్నెన్స్‌లతో ఆంధ్రప్రదేశ్ రక్తమోడుతోంది
- వైఎస్సార్‌సీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలపై ఒక పథకం ప్రకారం తప్పుడు కేసులు, అరెస్టులు, అదీ వీలుకాకపోతే, తనవాళ్లని ప్రోత్సహించి మరీ దాడులు
- రాష్ట్రంలో ఎవ్వరికీ రక్షణలేని పరిస్థితులు నెలకొన్నాయి.



# దగ్గుపాటి ఫౌండేషన్ తరపున 25 కుటుంబాలను దత్తత తీసుకున్న అశ్రిత

**సీఎం చంద్రబాబు అధ్యక్షతన స్వర్ణాంధ్ర-పీ4 ఫౌండేషన్ తొలి సమావేశం**

**పీ4 చైర్మన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో సమావేశం**

**5651 కుటుంబాలను దత్తత తీసుకునేలా ప్రణాళిక**

**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 4:** ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న %ూ%4 కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేందుకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కుమార్తె దగ్గుపాటి ఆశ్రిత ముందుకొచ్చారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన స్వర్ణాంధ్ర-పీ4 ఫౌండేషన్ తొలి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. జూమ్ ద్వారా అనంతపురం నగర పాలక సంస్థ కార్యాలయం నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. %ూ%4 చైర్మన్ దగ్గుపాటి ప్రసాద్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, ఎమ్మార్వో హరికుమార్, ఎంపీడీవో దివాకర్, డిప్యూటీ కమిషనర్ పావనితో పాటు పీ4బృందం సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన సందేశాన్ని అంతా విన్నారు. తొలి జనరల్ బాడీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పీ-4 లోగో ఖరారు చేశారు. పంద్రాగస్టు నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను గుర్తించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చంద్రబాబు చెప్పారు. ఈ సమావేశంలోనే తాము 25 కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు దగ్గుపాటి ఫౌండేషన్ ప్రకటించింది. 25 కుటుంబాలను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు తాము కృషి చేస్తామని దగ్గుపాటి ఆశ్రిత తెలిపారు. నగర కమిషనర్ బాలస్వామితోపాటు పీ4 బృందం మొత్తం అభినందించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ పీ-4 కార్యక్రమం అన్నది దేశంలో ఎక్కడా లేదని... పేద కుటుంబాలను ఉన్నత స్థానాలకు చేర్చే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమం పై ఎవరు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని ఆయన సూచించారు. పీ4ని సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రత్యేకంగా కమిటీలు వేసుకున్నట్లు చెప్పారు. ముఖ్యంగా అనంతపురం నగరంలో 5651 కుటుంబాలను గుర్తించామని ఆ కుటుంబాలు అత్యంత నిరుపేద స్థితిలో ఉన్నాయన్నారు. ఈ కుటుంబాలకు చేయూతనిచ్చి ముందుకు నడిపించే విధంగా దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నగరంలో ఎక్కువగా విద్యాసంస్థలు, ఆస్పత్రులు, పరిశ్రమలు, హోటళ్లు ఎక్కువగా ఉన్నాయని ఇలాంటి వారు పీ4 కార్యక్రమంలో భాగస్వామ్యమై మార్గదర్శిగా నిలవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. పీ4 అంటే కేవలం ఒక కుటుంబానికి ఆర్థిక సాయం చేయడమే కాదని.. ఆ కుటుంబాలకి అన్ని విధాలుగా అండగా ఉండి.. వారు ఉన్నతంగా రాణించే విధంగా సహకారం అందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యం అని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.



# విద్యార్థి హక్కుల కోసం 77 ఏళ్లపాటు పోరాడిన ఏబీవీపీ ఘనగాథకు సాక్ష్యంగా ధర్మవరంలో శోభాయాత్ర.

**దేశ సేవ కోసం విద్యార్థి శక్తిని మేల్కొల్పిన ఏబీవీపీ.**

**అంకుశం న్యూస్ ధర్మవరం జూలై 4:** విద్యార్థి హక్కుల కోసం 77 ఏళ్ల పాటు పోరాడిన ఏబీవీపీ ఘనఘాతకు సాక్షంగా ధర్మారంలో శోభాయాత్రను నిర్వహించడం జరిగిందని, దేశ సేవ కోసం విద్యార్థి శక్తిని మేల్కొల్పిన ఏబీవీపీ ఘన చరిత్ర కీలకమైనదని నియోజకవర్గ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు.అఖిల భారతీయ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు జెండా ఊపి శోభాయాత్రను ప్రారంభించారు. పట్టణంలోని ప్రధాన వీధులపై మూడు వేల మందికిపైగా విద్యార్థులు జెండాలతో, నినాదాలతో ఊరేగిపోయారు. విద్యార్థుల సమూహంతో ధర్మవరం పట్టణం సందడిగా మారింది. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, ఏబీవీపీ 77 సంవత్సరాల విజయ ప్రస్థానంలో విద్యార్థి హక్కుల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించింది అని, విద్యార్థి సమస్యలు ఉన్న ప్రతి చోటా పరిషత్ చైతన్యాన్ని చూపింది అని తెలిపారు. విద్యార్థులు దేశ భవితవ్యానికి మూలస్తంభాలుగా మారాలన్న దిశగా ఏబీవీపీ చేస్తున్న కృషి అభినందనీయం అని తెలిపారు. అలాగే, ఎమర్జెన్సీ సమయంలో దేశంలో చీకటి పాలన ఏర్పడినప్పుడు, ఏబీవీపీ కార్యకర్తలు దేశంలోని స్వేచ్ఛా విలువల కోసం కారాగార జీవితాలను అనుభవించారని, అటువంటి త్యాగాల వల్లే ఈ సంస్థకు ఒక ప్రత్యేక స్థానం వచ్చిందన్నారు. ఈ సందర్భంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ విద్యార్థి శక్తికి ఎంత ప్రాధాన్యత ఇస్తారో గుర్తు చేస్తూ, సత్య కుమార్ యాదవ్ దేశభక్తి, యువజన శక్తిని ప్రోత్సహించే దిశగా పనిచేస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, నగర సంయుక్త కార్యదర్శి గిరి, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ వాసుదేవ్, ఏబీవీపీ నాయకులు రాజేష్, విష్ణు, శశి, చరణ్, దయా, తరుణ్, పూర్వ ఏబీవీపీ కార్యకర్తలు, బీజేవైఎం నాయకులు మహేష్, పట్టణ, మండలాల అధ్యక్షులు , బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# తాను మంత్రిగా ఉన్నప్పుడే అన్న క్యాంటీన్ల ను ప్రారంభించా..

**రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో అన్న క్యాంటీన్ కు భూమి పూజ**

**3నెలల్లో నిర్మాణం పూర్తి చేసి.. 3పూటలా భోజనం అందిస్తామన్న పరిటాల సునీత**

**పేదల నోటి ముద్ద లాగిన దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి**

**మాట ఇచ్చిన ప్రకారం అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నామన్న సునీత**





**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 4:** రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో అన్న క్యాంటీన్ ఏర్పాటుకు తొలి అడుగు పడింది. ఎమ్మెల్యే పరిటాల సునీత రాప్తాడులోని పాత హాస్పిటల్ సమీపంలో అన్న క్యాంటీన్ కు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. క్యాంటీన్ కు భూమి పూజ చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ గతంలో తాను పౌరసరఫరాలశాఖ మంత్రిగా ఉన్నప్పుడే రాష్ట్రంలో అన్న క్యాంటీన్లకు తొలి అడుగు పడిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు అప్పట్లో ఛత్తీస్ ఘడ్, చెన్నై ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన క్యాంటీన్లను పరిశీలించామన్నారు. ఛత్తీస్ ఘడ్ లో క్యాంటీన్ల కంటే చెన్నై ప్రాంతంలో ఏర్పాటు చేసిన అమ్మ క్యాంటీన్లు ఎంతో బాగున్నాయన్నారు. అక్కడ భోజనం రుచితో పాటు, పూర్తి పరిశుభ్రమైన వాతావరణంలో క్యాంటీన్లు ఉండేవన్నారు. తాము అందించిన రిపోర్ట్ ప్రకారం రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్న క్యాంటీన్లను ప్రారంభించారన్నారు. అయితే జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కడ చంద్రబాబుకి మంచి పేరు వస్తుందోనన్న దురాలోచనతో క్యాంటీన్లను మూసివేయించారన్నారు. పేదవాడి నోటి వద్ద ముద్ద లాగిన దుర్మార్గుడు జగన్ అని మండిపడ్డారు. కానీ మేము వచ్చాక అన్న క్యాంటీన్లను పునఃప్రారంభిస్తామని హామీ ఇచ్చామని.. ఇచ్చిన మాట ప్రకారం క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఇందులో భాగంగా కొత్తగా రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో క్యాంటీన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరిన వెంటనే మంజూరు చేశారన్నారు. ఇక్కడ జాతీయ రహదారికి ఆనుకుని అందరికీ కనిపించేలా క్యాంటీన్ ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. రాప్తాడుకు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు, కూలీలతో పాటు జాతీయ రహదారి మీదుగా వెళ్లే వారికి కూడా ఇది ఉపయోగపడుతుందన్నారు. ప్రతి రోజు ఒక పూటకు 3వందల మందికి పైగా, 5రూపాయలకే ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం అందిస్తామన్నారు. ఎవరైనా తమ పుట్టిన రోజులు, పెళ్లి రోజులు ఇతర శుభకార్యాల సమయంలో ఇక్కడ భోజనం పెట్టిస్తే బాగుంటుందన్నారు. ఇందుకు దాతలు ముందుకు రావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మూడు నెలల్లోపు అన్న క్యాంటీన్ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారని.. అయితే రెండు నెలల్లోపే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ఎమ్మెల్యే సునీత అన్నారు...

# పన్ను ఎగవేతదారులను కట్టడి చేయాలి

**: రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్**

**: కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రులతో కూడిన కమిటీ వర్చువల్ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్..**

**అంకుశం న్యూస్ అనంతపురం, జులై 04 :** దేశవ్యాప్తంగా వస్తున్న జీఎస్టీ పన్నుల సరళిని పరిశీలించడానికి ఏర్పాటు చేసిన మంత్రుల కమిటీ శుక్రవారం న్యూఢిల్లీలో సమావేశమైనది. గోవా ముఖ్యమంత్రి నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ కమిటీలో సభ్యులుగా ఉన్న రాష్ట్ర ఆర్థిక %ఙ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ గారు అనంతపురం కలెక్టరేట్ లోని ఎన్ఐసి భవనం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ నేటి సమీక్ష ఎంతో ఫలవంతంగా జరిగిందని, పలు రాష్ట్రాలు అమలు చేస్తున్న డేటా అనలిటిక్స్, ఎన్ఫోర్స్మెంట్ విధానాలు పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం తరపున తాను కోరుకునేది ఏమంటే జీఎస్టీ డేటా యాక్సెస్ అన్ని రాష్ట్రాల ఇంట్రా స్టేట్ అండ్ ఇంటర్ స్టేట్ స్థాయిలోని సమాచారం లైవ్ గా యాక్సెస్ అందుబాటులో ఉంటే పన్ను ఎగవేతదారులను కట్టడి చేయడానికి, బెస్ట్ ప్రాక్టీసెస్ అమలుకు ఇంటర్ డిపార్ట్మెంటల్ అనుసంధానం చేస్తూ లైవ్ సమాచారం అందుబాటులో ఉండేలా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ తో చేస్తే ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని పటిష్ఠమైన వ్యవస్థ ఏర్పడుతుంది అని తెలిపారు. నేటి జీఎస్టీ రెవెన్యూ అనలిటిక్స్ పై మంత్రుల బృందం సమావేశం ఫలవంతమైనదని, వచ్చే సమావేశంలో మరింత విస్తృతంగా పురోగతితో చర్చిస్తామని, కమిటీ నేతృత్వం వహించిన గోవా ముఖ్యమంత్రి తెలిపారు.





## ఘనంగా జరిగిన అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు.:ఆర్డీవో ఏ.మహేష్



**అంకుశం న్యూస్ ధర్మవరం జూలై 4:** పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ మహేష్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో తో పాటు కార్యాలయ అధికారులు సిబ్బంది చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ తెలుగుజాతి ముద్దుబిడ్డ అల్లూరి సీతారామరాజు అని, బ్రిటిష్ పాలలను ఎదిరించి స్వరాజ్య సాధనలో ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి పోరాడిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని తెలిపారు. గిరిజనుల హక్కుల కోసం, వారి ఆత్మగౌరవం కోసం వారితో కలిసి ఆయన చేసిన స్వాతంత్ర పోరాటం చిరస్మరణీయదని తెలిపారు. అందుకే ప్రభుత్వము కూడా అల్లూరీ సీతారామరాజు జయంతి వేడుకలను నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వంగవీటి రంగా ఒక వ్యక్తి కాదు ఒక శక్తి - ఎంపీ కేశినేని శివనాథ్

**రాణి గారి తోటలో వంగవీటి రంగా విగ్రహావిష్కరణ**

**రంగా విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, టిడిపి రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధకృష్ణ**





**అంకుశం ప్రతినిధి విజయవాడ,జూలై 4:** వంగవీటి మోహన రంగా ఒక వ్యక్తి కాదని, ఒక శక్తి అని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు.. వంగవీటి మోహన రంగా 78వ జయంతి సందర్భంగా రాణిగారితోటలో రాధ రంగామిత్రమండలి ఆధ్వర్యంలో వంగవీటి రంగా విగ్రహావిష్కరణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, టిడిపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధకృష్ణ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బొప్పన భవకుమార్, ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు సామినేని ఉదయ్ భానులతో కలిసి వంగవీటి మోహన రంగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం రంగాకి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసిన నాయకులు ఎప్పటికి ప్రజల్లో గుండెల్లో నిలిచి వుంటారనటానికి రంగా జీవితం ఒక ఉదాహరణ అన్నారు. రంగా ఒక వర్గానికి చెందిన నాయకుడు మాత్రమే కాదని ప్రజా నాయకుడన్నారు. ప్రజల గుండెల్లో ఆయన స్థానం చిరస్థాయిగా వుందన్నారు. ఎన్డీయే కూటమి గెలుపులో వంగవీటి రాధ కీలకపాత్ర పోషించారని, భవిష్యత్తులో సుముచిత స్థానం లభిస్తుందన్నారు.రంగా ఆశయాల కోసం అందరం కలిసి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. వంగవీటి రాధ మాట్లాడుతూ పార్టీలు, కులాలు, ప్రాంతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఎ.పి.ఐ.ఐ.సి డైరెక్టర్ మండలి రాజేష్, 17వ, 18వ డివిజన్ అధ్యక్షులు రాయి రంగమ్మ, వేముల దుర్గారావు, జనసేన నాయకులు బాడిత శంకర్ లతో పాటు రాధ రంగా మిత్ర మండలి నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతా రామరాజు చిత్ర పటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే నల్లమిల్లి, ఎమ్మెల్సీ వీర్రాజు, జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 04:** రాజమహేంద్రవరంలో తూర్పుగోదావరి జిల్లా బిజెపి కార్యాలయలో విప్లవజ్యోతి, స్వాతంత్ర సమరయోధులు, మాన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు జయంతి, యువతకు స్ఫూర్తి ప్రదాత, దేశ ప్రతిష్ఠను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి శ్రీ స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా వార్ల చిత్ర పటాలకు నివాళులర్పించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏడాది పాలనలో అభివృద్ధి





**ప్రజలు ఈ ప్రభుత్వంపై పూర్తి సంతృప్తిగా ఉన్నారు.. పరిటాల శ్రీరామ్**

**సుబ్బరావుపేట గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం**

**ఎంపీ పార్థసారథితో పాటు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసిన శ్రీరామ్**

**అంకుశం న్యూస్ ధర్మవరం జూలై 4:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో గ్రామాల్లో మళ్లీ అభివృద్ధి కనిపిస్తోందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం మండలం సుబ్బరావుపేట గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీ పార్థసారథితో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శ్రీరామ్ ఇంటింటికీ వెళ్తూ ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. సంక్షేమ పథకాల అమలుపై ప్రజల నుంచి మంచి స్పందన కనిపించింది. కొన్ని చోట్ల పథకాలు అందని వారు శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. కొన్ని సాంకేతిక కారణాలు ఉండగా.. మరికొన్ని చోట్ల గత ప్రభుత్వంలో రేషన్ కార్డులు తొలగింపు వలన ఇలా జరిగిందని తెలియజేశారు. వీటన్నింటినీ కచ్చితంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో సచివాలయం వద్ద రైతులకు కంది విత్తనం పంపిణీ చేశారు. ఖరీఫ్ సీజన్ లో రైతులకు ఉపయోగపడే విధంగా కందులు పంపిణీ చేస్తోందన్నారు. రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఏడాది పాలనలో దాదాపు 90శాతం హామీలు నెరవేర్చామన్నారు. అయితే ఇది తొలి అడుగు మాత్రమేనని.. ఇంకా చేయాల్సింది చాలా ఉందన్నారు. ఇంకా నాలుగేళ్లలో చేయాల్సిన కార్యక్రమాల గురించి ఒ?క ప్రణాళిక ప్రకారం ముందుకెళ్తామన్నారు. కూటమి వచ్చాకనే గ్రామాల్లో మార్పు కనిపిస్తోందన్నారు. రోడ్లు మొదలుకొని గ్రామాల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో గత ప్రభుత్వం విఫలమైందన్నారు. కానీ ప్రచారం మాత్రం ఎంతో అద్భుతం చేసినట్టు చెప్పుకున్నారన్నారు. వైసీపీ చేసిన వినాశనం వలన అభివృద్ధి ఆగిందని.. దీనిని ముఖ్యమంత్రి పూర్తి స్థాయిలో గాడిలో పెడుతున్నారన్నారు. ప్రస్తుతం ఈ కార్యక్రమం ద్వారా తాము ప్రజలను కలుసుకునేందుకు ఒ?క మంచి అవకాశమని.. కేవలం చేసిన పని గురించి చెప్పడమే కాకుండా సమస్యలు తెలుసుకుంటున్నామని శ్రీరామ్ చెప్పారు. మరోవైపు ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ ఏడాది పాలనలో రాష్ట్రంలో ఎంతో మార్పు కనిపిస్తోందన్నారు. అమరావతి, పోలవరం వంటి ప్రాజెక్టుల్లో వేగం కనిపిస్తోందన్నారు. అలాగే రాష్ట్రానికి పెట్టుబడులు రావడం, ఉద్యోగల కల్పనపై ప్రజల్లో సంతోషం కనిపిస్తోందన్నారు.....

## నిస్వార్థ సేవకు నిజమైన రూపం ప్రజానేత సుధబాబుకి శుభాకాంక్షలు తెలిపిన గ్రామ ప్రజలు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 04:** అనపర్తి మండలం పేరా రామచంద్రపురం లో రెండుసార్లు ఏకగ్రీవంగా సర్పంచ్ పదవినిఅదిరోహించి ఆపదవికి వన్నె తెచ్చిన నిస్వార్థ ప్రజాప్రతినిధి గ్రామానికి ఎన్నోసేవలు అందించి, ప్రజల హృదయాలలో సర్పంచ్ తేతల సుధాకర్ రెడ్డి (సుధ బాబు) సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని అనపర్తి మండల బిజెపి అధ్యక్షులు కర్రి బుల్లిరెడ్డి అన్నారు,అనపర్తి మండలం పేరా రామచంద్రాపురం గ్రామ సర్పంచ్ తేతల సుధాకర్ రెడ్డి( సుధ బాబు) జన్మదిన సందర్భంగా శుక్రవారం బుల్లి రెడ్డి యూత్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు, తొలిత మల్లంపూడి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం, పంచాయితీ పరిధిలోగల పారిశుధ్య కార్మికులకు, గ్రామంలోని పేదలకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు, అనంతరం సుధ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, తొలిత సుధ బాబుకు సాలువ కప్పి పుష్పమాలవేసి ఘనంగా సత్కరించారు, అభిమానుల కోలహాల మధ్య కేక్ కట్ చేసి ఆనందోత్సవాలు జరుపుకున్నారు, ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు కర్రి బుల్లి రెడ్డి మాట్లాడుతూ పుష్కరకాలంగా గ్రామంలో రోడ్ల అభివృద్ధి డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించి అన్ని వర్గాల ప్రజల ప్రశంసలు పొంది ఉత్తమ సర్పంచ్ గా సుధ బాబు గుర్తింపు పొందారన్నారు, ప్రజలతోనూ అధికారులతోని సుధ బాబు సత్సంబంధాలతో గ్రామాన్ని మరింత ఆదర్శంగా తీర్చిదిద్దరన్నారు, పదవికి వన్నె తీసుకొచ్చారని పూర్వపు ఉపసర్పంచ్ కరి శ్రీనివాసరెడ్డి కొని ఆడారు, ద్వారంపూడి తాతారెడ్డి, కర్రి శ్రీనివాసరెడ్డి, కె ఎస్ ఎన్ రెడ్డి, కోనాల మణికంఠరెడ్డి, కర్రివెంకటరెడ్డి, అయ్యప్ప రెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకట రెడ్డి బుల్లి రెడ్డి యూత్ సభ్యులు పుష్ప మాలలు వేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు,

## సంఘం డైరీ ఇన్చార్జి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 04:** కోనసీమ అంబేద్కర్ జిల్లా రాయవరం మండలం చెల్లూరు గ్రామంలో సంఘం డైరీ పాల సేకరణ కేంద్రంలో పాడి రైతులు సీజనల్ వ్యాదులు గురించి జాగ్రత్తలు, పశులదానాలు గురించి పాడి రైతులు తో కలిసి అవగాహన సదస్సును అనపర్తి ఇన్చార్జ్ ఈ దివాకర్ రావు నిర్వహించారు. ఈసందర్భంగా ఇంచార్జి మాట్లాడుతూ మెరుగైన పశువులు కొనాలని వాటికి పెట్టే దుకాణాల విషయం లో జాగ్రత్తలు తీసుకోవాలని దానికి సంగం డైరీ తరుపున మా సహకారంతీసుకోవాలని డైరీ తరుపున మమమంచిదాణాలు సప్లై చేయడానికి మా సేవలను వినియోగించుకోవాలని దాని ద్వారా మంచి క్వాలిటీ పాలను డైరీ కి పంపించడానికి అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. అంతేకాకుండా పశు వుల ఆరోగ్య సమస్యలకి సంఘం డైరీ తరుపున వెటర్నరీ డాక్టర్లు అందుబాటులో ఉంటారని కనుక మీరు డాక్టర్ని వినియోగించుకోవాలని మెడికల్ పరంగా మినరల్ మిక్సర్, కాల్షియం ఆవుకి లేదా గేదెకి వాడాలని డైరీ తరుపున వచ్చే అవకాశాలు ఉపయోగించుకుంటూ రైతులు లాభసాటిగా ఉండాలని రైతులకు అర్థమయ్యేలా వివరించారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ సూపర్వైజర్ వెంకట్రావు, చెల్లూరుపాల సేకరణ కేంద్రం ఏజెంట్ రాము,పాడి రైతులు పాల్గొన్నారు

## నిషేధిత జాబితాలో ఉన్న డాటెడ్ ల్యాండ్స్, 22ఏ సమస్యల పరిష్కారానికి చర్యలు



**- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**

**అంకుశం న్యూస్అనంతపురం, జులై 04 :** అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం సాయంత్రం జిల్లాస్థాయి డాటెడ్ ల్యాండ్స్ కమిటీ, డిఎల్సి/ డిఎల్ఎన్సి సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిషేధిత జాబితాలో ఉన్న డాటెడ్ ల్యాండ్స్ ని, 22ఏ భూములను తొలగించేందుకు, "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వస్తున్న అర్జీలకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతివారం ఒక మండలం నుంచి ఒక డాటెడ్ ల్యాండ్స్, ఒక 22ఏ కేసులకు సంబంధించి ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఈ సమావేశంలో 22ఏకు సంబంధించి 19 క్లెయిమ్స్ ని విచారించడం జరగగా, అందులో 4 ఆమోదించగా, 13 తిరస్కరించగా, 2 దరఖాస్తులను పునః పరిశీలించాలన్నారు. డాటెడ్ ల్యాండ్స్ కి సంబంధించి 1 క్లెయిమ్స్ ని విచారించడం జరగగా, ఆ కేసుని పునః పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, డిఆర్ఓ ఏ.మాలోల, ఆర్డీఓలు కేశవనాయుడు, వసంతబాబు, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఆయా మండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## కంది విత్తనాన్ని రైతులుసద్వినియోగం చేసుకోండి

**వేరుసెనగకు అంతర పంటగా మరో పంట వేసుకోండి**

**రైతులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన**






**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 4:** ప్రభుత్వం రైతులకు ఉచితంగా అందించే కంది విత్తనాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రామగిరి మండలం నసనకోట గ్రామంలో రైతులకు కంది విత్తనం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు, టీడీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు. గ్రామ పరిధిలోని రైతులకు ఎల్.ఆర్.జి 52, 105 రకం విత్తనం కందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో రైతులు వేరుసెనగతో పాటు కందిని అంతర పంటగా వేసుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. కొన్ని చోట్ల కంది మాత్రమే వేసుకుంటురాన్నారు. వేరుసెనగతో పాటు కచ్చితంగా అంతర పంటగా మరో రకం పంట వేసుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే కంది విత్తనాన్ని ఎవరూ బయట విక్రయించకూడదన్నారు. వ్యవసాయశాఖ అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని ఎమ్మెల్యే సునీత సూచించారు...

## ప్రపంచ పోలీస్ క్రీడల్లో టీటీడీ సెక్యూరిటీ,విజిలెన్స్ అధికారుల అద్భుత విజయం

**దేశానికి బంగారు, కాంస్య పతకాలు టీటీడీకి గర్వకారణం**

**విజేతలను అభినందించిన టీటీడీ చైర్మన్, ఈవో**




**అంకుశం న్యూస్ తిరుపతి జూలై 4:** అమెరికాలోని బర్మింగ్‌హామ్ నగరంలో జరిగిన ప్రపంచ పోలీస్ మరియు ఫైర్ గేమ్స్ - 2025 పోటీల్లో టీటీడీ సెక్యూరిటవిజిలెన్స్ విభాగానికి చెందిన ఇద్దరు అధికారులు అరుదైన క్రీడా ప్రతిభను ప్రదర్శిస్తూ అద్భుత విజయాలు సాధించి జాతీయ మువ్వెన్నల పతాకాన్ని రెపరెపలాడించారు. 45 సంవత్సరాల పైబడిన విభాగం సింగిల్స్ టెన్నిస్ పోటీలో టీటీడీ విజీవో శ్రీ ఎ.సురేంద్ర స్వర్ణ పతకాన్ని గెలుచుకోగా, 55 సంవత్సరాల పైబడిన విభాగం సింగిల్స్ టెన్నిస్ పోటీలో వీజీవో శ్రీ ఎన్టీవీ రామ్ కుమార్ కాంస్య పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, టీటీడీ ఈవో జె.శ్యామలరావు విజేతలను అభినందించారు. ప్రపంచవ్యాప్తంగా 80 దేశాల పోలీస్, ఫైర్ విభాగాల నుంచి 9,000 మంది అథ్లెట్లు పాల్గొన్న ఈ ద్వైవార్షిక పోటీల్లో టీటీడీ అధికారుల విజయాలు దేశానికే గర్వకారణమని, టీటీడీకి ఇది ఒక గొప్ప గౌరవంగా నిలిచిందని కొనియాడారు. అదనపు ఈవో శ్రీ సి.హెచ్. వెంకయ్య చౌదరి, జేఈవో వీ.వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణలు కూడా విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ జాతీయ స్థాయి విజయం టీటీడీ సెక్యూరిటీ, విజిలెన్స్ విభాగం లోని అధికారుల నైపుణ్యాన్ని, నిబద్ధతను చాటిందని, ప్రపంచవ్యాప్తంగా టీటీడీ ప్రతిష్టను మరింత పెంచేలా ఈ విజయం తోడ్పడిందని పేర్కొన్నారు.

## భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలి

**- : శాంతి భద్రతలపై ప్రత్యేకంగా నిఘా ఉంచాలి**

**- : అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ**



**అంకుశం న్యూస్ అనంతపురం, జులై 04 :** మతసామరస్యానికి అతీతంగా గూగూడు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతోందని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ పేర్కొన్నారు. శుక్రవారం సింగనమల నియోజకవర్గం, నార్పల మండలం, గూగూడు కుళ్లయిస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆంజనేయస్వామి వారిని మరియు కుళ్లాయ స్వామిని ఎంపీ దర్శించుకోవడం జరిగింది. అనంతరం ఎంపీ మాట్లాడుతూ రాబోవు రెండు, మూడు రోజుల్లో భక్తులు సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉన్నందువలన పోలీస్ డిపార్టుమెంటు వారు జాగ్రత్తలు తీసుకోవాలని, శాంతి భద్రతలపై ప్రత్యేకంగా నిఘా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవ నాయుడు, డిఎస్పీ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ, తహసీల్దార్, ఈవో శోభారాణి, ఇతర అధికారులు మరియు సిబ్బంది, స్థానిక నాయకులు, గూగూడు సర్పంచ్ రమణమ్మ, సర్వజన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మిద్దెల నరసింహులు, రైల్వే బోర్డు మెంబెర్ శివ ప్రసాద్, మాజీ సర్పంచ్ రామాంజినేయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పచ్చావ చిన్న పేరయ్యకు ఘనంగా నివాళులు అర్పించిన ఇరిగినేని, దారపనేని

**కనిగిరి జూలై 4 అంకుశం న్యూస్:** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం మోపాడు గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు దివంగత కనిగిరి మాజీ శాసనసభ్యులు ఇరిగినేని తిరుపతి నాయుడు ముఖ్య అనుచరులు పచ్చవ చిన్న పేరయ్య భౌతిక కాయానికి ఇరిగినేని తిరుపతి నాయుడు కుమారులు రాజేంద్రప్రసాద్, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఘనంగా నివాళులర్పించారు. పీసీ పల్లి మాజీ సింగల్ విండో అధ్యక్షులు గడ్డం బాలసుబ్బయ్య,, లక్ష్మీ బాలాజీ స్టోన్ క్రషర్స్ అధినేత వల్లమూడి నాగేంద్ర, మన్నం వెంకటస్వామి, మోపాడు గ్రామ టిడిపి నాయకులు, ప్రముఖ బిల్డర్ దారపనేని సుబ్బారావు, మోపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు మొరుబోయిన గిడ్డయ్య యాదవ్, మోపాడు రిజర్వాయర్ సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య, వైస్ చైర్మన్ మోరుబోయిన నరసింహ యాదవ్, దేవరపు శ్రీహరి, దేవరపు దాల్ మాలాద్రి, యార సింగ్ రాయుడు, మట్లే రాహుల్ యాదవ్, మాజీ ఎంపిటిసి సప్పిడి రామయ్య, దారపనేని వారి కుటుంబ సభ్యులు, పచ్చావా వారి కుటుంబ సభ్యులు,మహంకాలి వారి కుటుంబ సభ్యులు, మోపాడు గ్రామస్తులు, భారీ సంఖ్యలో అంతిమయాత్రలో పాల్గొన్నారు.

